# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం



4వ వార్డులో బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

- సీఎం కేసీఆర్ ముందుచూపు ఉన్న నాయకుడు
- పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు
- బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలు బేజార్
- కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 17: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేటలోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పెద్ది వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తమ పార్టీ మేనిఫెస్టోను చూసిన ప్రతిపక్షాల నేతలు ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు. మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో రెట్టింపు అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నల్లా మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, వేల్పుగొండ పద్మ రాజు, సదానందం, శివరాత్రిస్వామి, రాయరాకుల సారంగం, యువరాజు పాల్గొన్నారు.

### అన్ని వర్గాలను ఆకట్టుకున్న మేనిఫెస్టో

నర్సంపేటరూరల్: బీఆర్ఎస్ ఎన్నిక మేనిఫెస్టో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సర్వాపురం 4వ వార్డులోని కాంగ్రెస్ పార్టీ నుంచి 25 కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. రాపోలు సమ్మయ్య, అలుకుంట మురళి, శివరాల కొమ్మాలు, బోసు సమ్మయ్య, శివరాత్రి మల్లమ్మ, సంపంగి సరోజన, శివరాత్రి సారయ్య, సంపంగి మల్లయ్య, శివరాత్రి దుర్గయ్య, దండుగుల శివ, అలుకుంట నర్సమ్మ, రాపోలు తిరుపతమ్మ, బోసు ఐలమ్మ, రాపోలు ఎల్లమ్మ, పల్లపు శిరీష, సంపంగి చిలుకమ్మ, అలుకుంట శ్రావణి, సంపంగి వంశీ, రాపోలు పండు, సంపంగి మల్లికాంబ, శివరాత్రి లక్ష్మి, గండికోట ఐలయ్య, ఓర్సు నాగరాజుతోపాటు మరికొంత మంది ఉన్నారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే నర్సంపేటను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇర్ఫాన్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, సంపంగి సాలయ్య, రాపోలు వెంకటస్వామి పాల్గొన్నారు.

### జనరంజక పాలన అందిస్తున్న బీఆర్ఎస్

దుగ్గొండి: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తున్నదని, దీంతో ఇతర పార్టీల వారు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి, మందపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నాచినపల్లి నుంచి జన్ను గోవర్ధన్, శెట్టి అశోక్, మంద సంజీవ, సుధాకర్, మాదాసి శ్రీనివాస్, మదిరకు చెందిన వారిలో పరుపాటి రఘోత్తంరెడ్డి, పాపిరెడ్డి, విష్ణురెడ్డి, మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యుడు ఈసంపల్లి చేరాలుతోపాటు మరికొందరు ఉన్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, బీఆర్ఎస్ ఎన్నారై సెల్ ప్రతినిధి రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ పల్లాటి జైపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా



బుడిగ జంగాలకాలనీ యూత్ సభ్యులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నరేందర్

- నాకు మద్దతునిచ్చే వారిని కాపాడుకుంటా
- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- బీఆర్ఎస్‌లో యూత్ సభ్యుల చేరిక
- ఎమ్మెల్యే పనితీరుకు ఆకర్షితులైనట్లు వెల్లడి

గిర్మాజీపేట, అక్టోబర్ 17: రాబోయే రోజుల్లో పరిశ్రమలను తీసుకొచ్చి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. 37వ డివిజన్‌లోని బుడిగ జంగాలకాలనీకి చెందిన 30 మంది యూత్ సభ్యులతోపాటు 12వ డివిజన్‌కు చెందిన బీజేపీ యూత్ నాయకులు వసంత్, సాయి మిత్ర బృందం సోమవారం రాత్రి శివనగర్‌లోని క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నగరాభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతూ నిత్యం జనాల్లో ఉంటూ వారి సాదకబాధలను తెలుసుకుంటూ.. వారికి అండగా ఉంటున్న ఎమ్మెల్యే నరేందర్ పనితీరుకు ఆకర్షితులై తాము బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ తూర్పులో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించినట్లు వెల్లడించారు. వరంగల్ బస్‌స్టేషన్, కలెక్టరేట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. రూ. 1200 కోట్లతో అధునాతన సౌకర్యాలతో 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖానను త్వరలోనే నగర ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామన్నారు. తనకు మద్దతు తెలుపుతున్న వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత బోగి సురేశ్, 37వ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ఫిరోజ్, యూత్ నాయకులు రేవంత్, నిరంజన్, వేణు, కుమార్, ముకేశ్, వీరస్వామి, జోగేందర్, హరిబాబు, కిశోర్, కేశవ్, రమేశ్, కుమారస్వామి, నాగార్జున, వీరేశ్, కుమారస్వామి, శివ, నరేశ్, 12వ డివిజన్ యూత్ నాయకుడు సిరాజ్ పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు గట్టికొప్పుల సతీష్, S/o. వీరస్వామి, వయస్సు: 33 సం.లు, వృత్తి: ఉద్యోగం, నివాసం: ఇంటి నెం. 41-1-209, బొల్లికుంట గ్రామము, ఖిలా వరంగల్ మండలం, వరంగల్ జిల్లా వారు క్రింద పేర్కొన్న షెడ్యూల్ దాఖాల ఆస్తి దస్తావేజు నెం. 6165/2023, తేది: 31-07-2023, S.R.O. వరంగల్ పోర్టు ఆస్తిని FIN CARE SMALL FINANCE BANK WARANGAL వారి వద్ద కుదవపెట్టి వారి అవసరాలకు అప్పును పొందుతున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి అభ్యంతర మరియు ఆక్షేపణలు ఉన్నచో ప్రకటన తేది నుండి వారం (7) రోజులలో క్రింద పేర్కొన్న వారికి తెలుపగలరు. గడువు తరువాత వచ్చిన అభ్యంతరములు, ఆక్షేపణలు చట్టరీత్య చెల్లనేరవు.

<u>షెడ్యూల్ ఆస్థి:</u> RCC ఇల్లు మరియు ఖాళీ స్థలం గల ఇల్లు GP N. 1-93 (పాతది), కొత్తది: 41-1-100 బొల్లికుంట, ఖిలా వరంగల్ మండల్ మరియు జిల్లా వరంగల్, విస్తీర్ణం: 212 చ.గజాలు సరిసమానం 177.25 చ.మీటర్లు ప్లింత్ ఏరియా 558.00 చ.మీటర్లు. హద్దులు: తూర్పు: K. రాజు గారి ఇల్లు, పడమర: M. నగేష్ గారి ఇల్లు, ఉత్తరం: P. దాసు గారి ఇల్లు, దక్షిణం: రోడ్డు మరియు మిగిలి భాగం. ఇల్లు M.అనిత గారి ఇంటి నెం. 41-1-100/A మరియు సమ్మక్క గారి స్థలం.

సం./- **కుక్కడపు సత్యనాథ్,** అడ్వకేట్, ఇ.నెం. 8-9-131, జె.పి.యన్. రోడ్, వరంగల్. సెల్: 99666 94600.

# మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి

- వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- రూ. 2,700 కోట్లతో అభివృద్ధి
- ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు
- విపక్షాల మాటలు నమ్మొద్దు
- సమావేశంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్



ఎమ్మెల్యే రమేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మార్నేని

వర్ధన్నపేట, అక్టోబర్ 17: తనను వర్ధన్నపేట ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రుల సహకారంతో తొమ్మిదిన్నరేళ్లలో రూ. 2,700 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. మూడోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన అరూరి మంగళవారం డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వర్ధన్నపేటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ప్రజలకు ఇచ్చిన మాట, నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నిత్యం నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నానని చెప్పారు. మూడోసారి తనకు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. మరోసారి తాను ఎమ్మెల్యేగా గెలిస్తే సీఎం కేసీఆర్, మంత్రుల సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల్లో ఏదో ఒకటి ప్రతి గడపకూ అందుతున్నట్లు అరూరి చెప్పారు. వచ్చే ఐదేళ్లలో పేదలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను తయారు చేశారన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే విపక్ష పార్టీల అభ్యర్థులను ఏమాత్రం నమ్మొద్దని ఎమ్మెల్యే రమేశ్ కోరారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరిలాగా తయారైందని విమర్శించారు. అలాగే, తెలంగాణకు ఏమాత్రం సహకారం అందించని బీజేపీ నాయకులు కూడా ఓట్ల కోసం వస్తున్నారన్నారు. ఇలాంటి నాయకులను ప్రజలు, పార్టీ శ్రేణులు గ్రామాల్లో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన విపక్ష కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సమావేశంలో ఎంపీపీలు అన్నమనేని అప్పారావు, మార్నేని మధుమతి, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షురాలు లలితాయాదవ్, ఏఎంసీ చైర్మన్ స్వామిరాయుడు, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **NARSAMPET Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **BHUKYA LAXMI, W/O. VENKANNA,** Resident of # 2-83B, Viryathanda, Gollapally, (M) Nallabelly, Dist. WGL. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**<u>SCHEDULE OF THE PROPERTY</u>**

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రారు గారి పరిధిలో జిల్లా పరిషత్: వరంగల్, మండల పరిషత్తు: నల్లబెల్లి, రెవెన్యూ గ్రామం: గ్రామ పంచాయితీ: గొల్లపల్లి, గొల్లపల్లి గ్రామ పంచాయితి పరిధిలో (వీర్య తండ)లో గల ఇంటి నెం. 2-83B గల ఆర్.సి.సి. కప్పుతోనున్న ఇల్లు & ఇంటికి చెందిన ఖాళీ స్థలంతో యుక్తంగా మొత్తం విస్తీర్ణం: 319.54 చ.గ.లు సరియగు 267.17 చ.మీ. ప్లింత్ ఏరియా 676 చ.ఫీ. ఆర్.సి.సి. సదరు ఆస్థి యొక్క చుట్టు హద్దులు: ఉత్తరము: గుగులోతు కొండయ్య గారి ఇల్లు, దక్షిణము: జి.పి. రోడ్, తూర్పు: భూక్య వెంకన్న గారి ఖాళీ స్థలం, పడమర: జి.పి. రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

# వాహన తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

- నిబంధనలు అతిక్రమిస్తే వెహికిల్స్‌ను సీజ్ చేయాలి
- సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి
- రిజిస్టర్లు మెయింటెన్ చేయాలి
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

నర్సంపేటరూరల్, అక్టోబర్ 17: వాహన తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య ఆదేశించారు. మండలంలోని మహేశ్వరం గ్రామ శివారు నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మంగళవారం ఆమె పరిశీలించారు. తొలుత చెక్‌పోస్టుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ ఉన్నతాధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం అక్రమ రవాణా జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. చెక్‌పోస్టు వద్ద రిజిస్టర్లను విధిగా మెయింటెన్ చేయాలన్నారు. ఆమె వెంట నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ పుప్పాల తిరుమల్, తహసీల్దార్ కే విశ్వప్రసాద్, నర్సంపేట టౌన్ సీఐ సుంకరి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

నర్సంపేట: ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఉన్న పోలింగ్ బాక్స్‌లు, స్ట్రాంగ్స్ రూమ్‌లను మంగళవారం ఆమె పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్లపై సూచనలు, సలహాలు అందించారు. పోలింగ్ సామగ్రిని భద్రపరిచేందుకు అవసరమై గదులను పరిశీలించారు. ఓటరు జాబితాపై పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్‌లకు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నుంచే పోలింగ్ సిబ్బందిని పంపించేందుకు వివిధ రూట్లను సిద్ధం చేయాలని కోరారు. ఎన్నికల నిబంధనలను అధికారులు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఆమె వెంట మార్కెట్ అధికారి ప్రసాదరావు ఉన్నారు.



పోలీస్, రెవెన్యూ అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **HANAMKONDA Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **VAKKALA NIROSHA, W/O. VAKKALA PRADEEP,** Resident of H.No. 10-114, Narayanagiri, WGL (Urban) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**<u>SCHEDULE OF THE PROPERTY</u>**

All that the piece and parcel of House admeasuring 347-78 Sq.Yards, Built up area RCC Ground Floor Building 895.95 Sq.Fts., bearing H.No. 10-11A, Situated at Narayanagiri (Revenue Village), Dharmasagar (Mandal), Hanumakonda (District), within the Minor Gram Panchayath Mallakpalle Limits, under the jurisdiction of Sub District Bheemadevarapally (2001) and Registration District Warangal bounded by: North: House of Chinna Mallaiah, South: GP Road, East: House of Vakkala Komuraiah, West: House of Vakkala Ilaiah.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117